ChimataMusic.com

# సిరిమల్లెపువ్వా.. సిరిమల్లెపువ్వా..

**చిత్రం: పదహారేళ్ళ వయసు (1978)**

**పాడినవారు: S జానకి**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: చక్రవర్తి**

---

**పల్లవి:**

సిరిమల్లెపువ్వా.. సిరిమల్లెపువ్వా..

చిన్నారి చిలకమ్మా..

నావాడు ఎవరే?? నా తోడు ఎవరే??

ఎన్నాళ్ళకొస్తాడే??

సిరిమల్లెపువ్వా.. సిరిమల్లెపువ్వా..

చిన్నారి చిలకమ్మా..

నావాడు ఎవరే?? నా తోడు ఎవరే??

ఎన్నాళ్ళకొస్తాడే??

సిరిమల్లెపువ్వా..

**చరణం 1:**

తెల్లారబోతుంటే.. నా కల్లోకి వస్తాడే..

కళ్ళారా చూదామంటే.. నా కళ్ళు మూస్తాడే..

ఆ అందగాడు.. నా ఈడు జోడు ఏడే??

ఈ సందెకాడ.. నా చందమామ రాడే!!

చుక్కల్లారా.. దిక్కులు దాటి..
వాడెన్నాళ్ళకొస్తాడో??

సిరిమల్లెపువ్వా.. సిరిమల్లెపువ్వా..
చిన్నారి చిలకమ్మా..
నావాడు ఎవరే?? నా తోడు ఎవరే??
ఎన్నాళ్ళకొస్తాడే??

సిరిమల్లెపువ్వా..

## చరణం 2:

కొండల్లో కోనల్లో.. కూయన్న ఓ కోయిలా..
ఈ పూల వానల్లో.. ఝుమ్మన్న ఓ తుమ్మెదా!!

వయసంతా వలపై.. మనసే మైమరపై ఊగేనే..
పగలంతా వగలు.. రేయంత దిగులు రేగేనే!!

చుక్కల్లారా.. దిక్కులు దాటి..
వాడెన్నాళ్ళకొస్తాడో??

సిరిమల్లెపువ్వా.. సిరిమల్లెపువ్వా..
చిన్నారి చిలకమ్మా..
నావాడు ఎవరే?? నా తోడు ఎవరే??
ఎన్నాళ్ళకొస్తాడే??

సిరిమల్లెపువ్వా..